నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 28 మార్చి 2025 | MAHABUBNAGAR NARAYANPET

రంగారెడ్డికి పాలమూరు నీరు
నడిగడ్డకు కన్నీరా?

- సీఎం రేవంత్ నా మిత్రుడే
- కానీ.. మాజీ సీఎంలు వైఎస్, కేసీఆర్ నా గురువులు
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూర్, మార్చి 27 : ఉమ్మడి పాల మూరు జిల్లాలో ఉన్న మాకు సరిపడా నీటి సౌకర్యం లేక పక్క రాష్ట్రం అయిన ఏపీపై ఆధార పడాల్సి వస్తుంది. ప్రభుత్వమేమో పాలమూరు నీటిని రంగారెడ్డికి తరలిస్తు మాకు కన్నీరు మిగులు స్తున్నారని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి శాసన మండలిలో రైతుల పక్షాన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం నడిగడ్డ రైతుల కోసం రిజర్వాయర్లు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసి మేలు చేశారన్నారు. మిగిలిపో యిన పనులకు కనీసం రూ.40 కోట్ల మేరకు ఖర్చు చేసి పనులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాజకీయాల్లోకి రాక ముందే ప్రస్తుత సీఎం రేవం త్‌రెడ్డి నాకు మంచి మిత్రుడు.. కానీ వైఎ స్సార్, కేసీఆర్‌లు నాకు గురు వులన్నారు. నడిగడ్డలో ఉన్న ప్రాజెక్టుల గురించి, సాగునీటి విషయంలో చేప ట్టాల్సిన పనుల గురించి, వాటి ద్వారా ప్రజలకు కలిగే మేలుపై సీఎం రేవం త్‌రెడ్డికి వినతి పత్రాల ద్వారా తెలియ చేశామన్నారు. రేవంత్‌రెడ్డి పాల మూరు బిడ్డ కాబట్టి స్థానిక ప్రజలకు మేలు చేస్తారని భావిస్తున్నానన్నారు. ఇంత వరకైతే ఏమి చేయలేదని ముందు ముందు చేస్తారనే నమ్మకం ఉందన్నారు. సాగునీటి విషయంలో అన్న దాతల గోస పట్టించుకోక పోతే పాలమూరు జిల్లాలో గతంలో సాదిం చిన సీట్లు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా అందరితో(మంత్రులు, ఎమ్మెల్యేలు) నాకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. రాష్ట్రభివృద్ధి విషయంలో రైతాంగానికి మేలు చేసే కార్యక్రమాల్లో కేసీఆర్ ఆలో చనల ముందు అందరి ఆలోచనలు దిగువే అన్నారు. తుమ్మిళ్ల ఎత్తి పోతల ద్వారా 50 శాతం సాగునీటి సమస్యలు పరిష్కారమ య్యాయని, చిన్నోని పల్లె రిజార్వాయర్ నిర్మాణం వల్ల మిగతా 50 శాతం సాగునీటి సమస్యలు పరిష్కరించబడ తాయన్నారు. కావున ప్రభుత్వం స్పందించి అవసరమైన నిధులు మంజూరి చేసి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. అలంపూర్ ఆలయంలో కొందరు అక్రమాలకు పాల్పడుతూ అభివృద్ధి నోచుకోవడం లేదని ఒక సారి మీ మంత్రుల బృందంతో అలంపూరు క్షేత్రం సందర్శించి అక్కడి విషయాలను కూలంక షంగా తెలు సుకుని అవసర మైన నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి కొండా సురేఖను ఎమ్మెల్సీ చల్లా కోరారు. హెలిక్యాప్టర్ల ద్వారా రాజకీయాల్లోకి రాలేదని, సాధారణ పౌరు డిగా ప్రజా సేవే ధ్యేయంగా వచ్చామన్నారు. ప్రజలకు మేలు చేయడమే పరమావధిగా ముందుకు సాగుతున్నానన్నారు. ప్రభుత్వం వాస్తవాలు గ్రహించి అవసర మైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

రైతులందరికీ రుణమాఫీ కాలేదు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, మార్చి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం వంద శాతం రైతు రుణ మాఫీ చేశామని చెబుతున్నారు, కానీ.. మిగతా నియోజకవర్గాల సంగతేంటో గాని నా అలంపూరు నియో జకవర్గంలో కనీసం 50 శాతం మంది రైతులకు రెండు లక్షల రుణ మాఫీ ఇప్పటి వరకు పూర్తి కాలేదని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రస్తా వించారు. అలంపూర్ నియో జకవర్గంలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడం వల్ల మిర్చి పంటల సాగు అధికంగా ఉంటుందన్నారు. అయితే గిట్టుబాటు ధరలు లేక రైతులు విల విలా డతున్నారన్నారు. ప్రభుత్వం తర పున మిర్చికి కనీసం రూ.20 వేలు క్వింటాకు గిట్టుబాటు ధరలు కల్పించి డిమాండ్ చేశారు. మూరు మూల గ్రామాలకు సర్కారు బస్సులు లేక ఆయా గ్రామాల్లో ప్రజలు తీబ్బం దులు పడున్నారని ఆరో పిం చారు. అదే విధంగా అలంపూర్ నియో జకవర్గంలోని వివిధ గ్రామాలకు ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేం దకు బస్‌డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల కోరిక మేరకు నియో జకవర్గంలోని ప్రతి గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

అబద్ధాలు ఆడితే ఎవరు నమ్ముతారు

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మాగనూరు, మార్చి 27 : మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు నెలల కిందట జరి గిన ఫుడ్ పాయిజన్ విషయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు ఆడుతూ తను చెప్పినవన్నీ నిజాలు అని నమ్మించే విధంగా ప్రసంగం చేస్తే మక్తల్ నియోజకవర్గంలో ప్రజలు ఎవరూ నమ్మరని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మాగనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గలు ప్రజలు మీ పరిపాలనను 15 నెలల నుంచి గమని స్తున్నారన్నారు. మాగనూరు జెడ్పీహె చ్ స్ లో ఫుడ్ పాయిజన్ జరి గిన రెండో రోజు కూడా విద్యార్థులకు వండిన అన్నంలో పురుగులు రావడం వల్ల, విద్యార్థులకు పురుగుల అన్నం పెడితే మళ్లీ విద్యార్థులు అనారోగ్య బారిన పడాల్సిన పరిస్థితి వస్తుందని నేపథ్యంతో, ఆ ఆహారం చల్లించి, సొంత డబ్బులతో బియ్యం తెప్పించి విద్యార్థులకు ఆహారం పెట్టిస్తే ఓర్చు కోలేని ఎమ్మెల్యే, అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెబు తూ సభలోని సభ్యులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరో పించారు. బీఆర్ఎస్ హయాంలోనే మక్తల్ కోర్టు, నూతన దవాఖాన భవనం, ఫైర్ స్టేషన్, సంగం బండ లెఫ్ట్‌లో లెవెల్ కెనాల్ కాల్వ బండ పగలగొట్టడానికి కూడా నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన పనులకు ఆడంబరాలతో మళ్లీ భూమి పూజలు చేశారు తప్పా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరు చేసింది ఏమిటో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రజలు సాగు నీరుకు, తాగు నీరుకు, కరెంటు కోతలతో ఎన్ని కష్టాలు పడుతున్నారో ఎప్పుడైనా గమనించారా, ఎక్కడైనా పరిశీలిం చారా అని ప్రశ్నించారు. సంగం బండ రిజర్వాయ ర్ లో సాగు నీరు ఉన్నా రైతులకు సక్రమంగా సాగునీరు అందిం చలేని విధంగా మీ పాలనలో కొన సాగుతుందని మండిపడ్డారు. ఇరి గేషన్ శాఖ మంత్రి ఒక అవగాహన లేదని, అలాంటి మంత్రికి రైతుల కష్టాలు ఎలా తెలు స్తాయని, రైతుల కష్టా లు పట్టించుకునే నాథుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో లేడని వాపోయారు. రైతుల కష్టాలు తెలు సుకున్నది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రోజు కూడా రైతులు సాగు నీటికి ఇబ్బం దులు పడిన దాఖలాలు లేవని వివరిం చారు. సమా వేశంలో మాగనూరు పీఏసీసీఎస్ అధ్యక్షుడు వెంక టరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, పూల రాములు, పల్లె మారెప్ప, బసంత్‌రెడ్డి, సుల్తాన్, డీజిల్ సబెన్న, అలీ పాల్గొన్నారు.

చేతికొచ్చిన పంట ఎండిపోగా పశువులకు మేతగా బైక్‌పై తీసుకెళ్తున్న రైతు

గద్వాల జిల్లాలో నీరందక నెర్రెలిచ్చిన వరి పొలం

ఎండిన వరి పొలంలో రైతు

నీరు ఇంకింది
వరి ఎండింది

- సాగునీటి కష్టాలు తీవ్రతరం
- అడుగంటుతున్న భూగర్భ జలాలు, వట్టిపోయిన చెరువులు
- నెర్రెలుబారుతున్న పొలాలు
- పశువుల మేతగా వినియోగం
- ఆశలు ఆవిరితో కర్షకన్న దిగాలు
- పరిహారం చెల్లించాలని డిమాండ్

గద్వాల, మార్చి 27 : సర్కారు ముందు చూపు లేక పోవడం, వర్షాలు వచ్చిన సమయంలో రిజర్వాయర్లు నింపుకోక పోవడం వల్ల ప్రస్తుతం రైతులు సాగు చేసిన పంటలకు సాగునీరు అందడం లేదు. దీంతో సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు. వాస్తవంగా యాసంగి సాగుకు ముందే ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు ఆయా ప్రాజెక్టుల్లో ఉన్న నీటి లభ్యత ఆధారంగా యాసంగి సాగు ప్రణా ళిక రూపొం దించాలి. దీని కోసం ఐఏబీ (ఇరి గేషన్ అడ్వైజ్ బోర్డు) సమావేశం నిర్వహించి అందులో నిర్ణయం తీసుకోవాలి కానీ అధికారులు ఐఏబీ సమావేశం నిర్వహించకుండా సాగునీటి ప్రణా ళిక రూపొందించడం, ఈ విషయం రైతులకు తెలియక పోవడంతో వారు ఇష్టారీతిగా పంటలు సాగుచేసే సినట్లు తెలిసింది. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో అర కొర నీరు ఉండడం, వర్షాలు వచ్చిన సమయంలో రిజర్వాయర్లు నింపుకోక పోవడం, నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరి ధిలోని ర్యాలంపాడ్ రిజర్వాయర్‌లో పూర్తి స్థాయిలో నీరు అధికారులు నింపక పోవడం వల్ల దాని పరి ధిలో 104 ప్యాకేజీ కింద రైతుల సాగు చేసిన పంటలకు సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయి. కండ్ల ముందే చేతికి వచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతుల కడుపులో మసి పోసినట్లు అవుతున్నది. పంటలు ఎండుతున్నా అటు అధికారులు, ఇటు ప్రభుత్వం పట్టిం చుకోక పోవడంతో రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు. పంట నష్టం అంచనా వేసి పరి హారం చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతులు తమ పంటలు ఎండి ఇబ్బందులు పడుతున్న అధికార పక్షం నాయకులు కనీసం పంటల పరిశీలన చేయక పోవడంపై గుర్రుగా ఉన్నారు. పంటలు కాపా డతామని మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కర్ణాటకు వెళ్లి హడావుడి చేశారే తప్పా తమ పంటలను కాపాడ డానికి నీటిని విడుదల చేయిం చడంలో అందరూ విఫలమయ్యారంటూ రైతులు ఆరో పిస్తున్నారు.

నెర్రెలిచ్చిన భూములు

ర్యాలంపాడ్ రిజర్వాయర్ 104 ప్యాకేజీ పరిధిలో కొండా పురం,వెంక టాపురం, రంగాపురం, గువ్వలదిన్నె, ఇర్కిచేడ్ గ్రామాల్లో సుమారు 8వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ప్రస్తుతం ఆ పంటలకు నీరు అందక సుమారు 3వేల ఎకరాలకుపైగా వరి పంటలు ఎండిపో యినట్లు రైతులు చెబుతున్నారు. బోర్ల కింద ఎకరా, అర ఎకరాకు నీరు పారితే ఆ పంటను మాత్రమే రైతులు కాపా డుకుంటున్నారు. పంటలు ప్రస్తుతం చేతికి వచ్చే దశలో ఉండగా నీరు సక్రమంగా అందక పోవడంతో భూములు నెర్రెలు బారాయి. పంట పెరి గిన వరి కర్రలు మొత్తం తాలుగా ఉన్నాయి. దీంతో రైతులు పంట కోసి పశువులకు మేతగా వినియో గిస్తున్నారు. రెండు తడులు దిగువకు నీటిని విడుదల చేస్తే పంట మొత్తం చేతికి వచ్చేదని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎండని పంటలు ఇప్పుడు ఎందుకు ఎండుతున్నాయని రైతులు ఇరి గేషన్ అధికారులు, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. సర్కారుకు, అధికారులకు ముందుచూపు లేక పోవడం వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందని రైతులు ఆరో పిస్తున్నారు. కళ్ల ముందే పంట ఎండి పోయి పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంటే రైతుల కడుపు మండుతున్నది.

జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలో ఎండిన వరి చేనులో దిగాలుగా రైతు

నాలుగెకరాలు సాగు చేస్తే ఎకరా మిగిలింది

మొత్తం నాలుగు ఎకరాల వరి పంట సాగు చేశా. ప్రస్తుతం మూడు ఎకరాల పంట పూర్తిగా ఎండిపోయింది. బోరు ఉన్నందుకు ఒక ఎకరా పంటకు నీరు పారడంతో దానిని కాపాడుకుంటున్నా. చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేయలేమని అధికారులు చెబితే మేము పంటలు సాగు చేసే వాళ్లం కాదు. నీళ్లు వస్తాయనే ఆశతో రైతులు వరిపంట సాగు చేశారు. పంట మొత్తం చేతికి వచ్చే దశలో ఎండిపోయింది. ప్రస్తుతం రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. వారి బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రభుత్వం పంట నష్టపరిహారం అంచనా వేయించి రైతులను ఆదుకోవాలి. లేదంటే చావులే శరణ్యం.

\- నర్సింహులు, రైతు, శివరంగాపురం

తొమ్మిది ఎకరాల్లో వరి ఎండి పోయింది

అన్నదమ్ములం అందరం కలిసి తొమ్మిది ఎకరాల్లో వరి సాగు చేశాం. పంట కోత దశకు వచ్చే సమయానికి నీరు కింది ఆయకట్టుకు రావడం లేదు. దీంతో తొమ్మిది ఎకరాల్లో పంట ఎండి పోయింది. ఎండిన పంటను పశువులకు మేతగా వాడుకుంటున్నాం. ఎకరాకు సుమారు రూ.30వేలకు పైనే పెట్టుబడి పెట్టాం. మొత్తం పెట్టుబడి రూ.3లక్షల వరకు అయింది. పెట్టుబడి అంత బూడిదలో పోసిన పన్నీరైంది. ఇటు ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వక, సాగునీరు అందించక పోవడంతో రైతుల పరిస్థితి గందరగోళంగా తయారైంది. ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలి.

\- ఎల్లప్ప,రైతు, వెంకటాపురం, కేటీదొడ్డి మండలం

కేటీదొడ్డి మండలంలో ఎండిన వరిని కోసిన దృశ్యం

పశువులకు మేతగా వాడుతున్నాం..

వరి పైరు చేతికి వచ్చే సమయంలో కింది పంటల వరకు నీరు రాలేదు. దీంతో సాగు చేసిన మూడు ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయింది. ఎండిపోయిన వరి పంటను పశువులకు మేతగా వాడుకుంటున్నాం. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రైతులు ఎదుర్కోన లేదు. గతంలో నీరు పుష్కలంగా ఉండడంతో పంటలు బాగా సాగు చేశాం. ఈ ఏడాది వరి పంట సాగు చేసిన రైతులందరూ నష్టపోయారు. ఇప్పటి వరకు అధికారులు పొలాల దగ్గరకు వచ్చి పంట నష్టం అంచనా వేయలేదు. ప్రభుత్వానికి, అధికారులకు రైతులంటే చులకనగా కనిపిస్తున్నారు.ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

\- నాగప్ప, రైతు, వెంకటాపురం, కేటీదొడ్డి మండలం

ఆహార ఉత్పత్తిలో అగ్రభాగాన

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

విద్యార్థినులతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 27 : ఆహార ఉత్పత్తిలో భారత దేశం భవిష్య త్‌లో అగ్రభాగాన నిలువబోతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. గురువారం వనపర్తి మండలం పెద్దగూడెం శివారులో ఉన్న మహిళా వ్యవసాయ డిగ్రీ కళా శాలను ఆయన సందర్శించి విద్యార్థినులతో ముచ్చటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో వ్యవసాయరంగం అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు విని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేకంగా దృష్టి సారించి వ్యవసాయ కళా శాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తాను వ్యయ సాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్య త్‌లో అన్ని రంగాలకు మార్గదర్శకం అవుతుందని భావించి వనపర్తిలో వ్యవ సాయ డిగ్రీ కళా శాలను ఏర్పాటు చేసి 20 ఎకరాల స్థలం కేటా యించి అన్ని వసతులతో అద్భుత మైన కళాశాలను నిర్మించేందుకు కృషి చేశానన్నారు. దురదృష్టవ శాత్తు అధికారం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపో యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో విశేషమైన మార్పులు వ్యవసాయ రంగంలో తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందన్నారు. కార్య క్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, తిరుమల్ ఉన్నారు.

భూసేకరణ నోటీసులు తిరస్కరణ

- కాట్రేవుపల్లి జీపీ కార్యాలయం గోడకు అతికించిన రెవెన్యూ సిబ్బంది
- పరిహారంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలంటున్న రైతులు

మక్తల్, మార్చి 27 : నారాయ ణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకం నిర్మాణంలో భాగంగా భూసేకరణ చేస్తున్న అధికారులు భూములు పోయే రైతులకు నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన అధికారులకు రైతు లెవ్వరూ నోటీసులు తీసుకోకపోవడంతో అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే నారాయ ణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భూమిని కోల్పోతున్న మక్తల్ మండలం కాట్రేపల్లి గ్రామంలో ప్రధాన పంప్ హౌస్ నిర్మాణం కోసం 49మంది రైతులకు సంబంధిం చిన 64ఎకరాలకు రెవెన్యూ అధికారులు ఏ ఏ రైతు ఎంత భూమి కోల్పోతున్నాడని నోటీసులు ఇవ్వడానికి గ్రామానికి వెళ్లారు. మక్తల్ ఆర్‌ఐలు రాములు, భూపాల్‌రెడ్డిలు భూమిని కోల్పోతున్న రైతులకు నోటీసులు ఇవ్వడానికి వెళ్లగా, ఒకరిద్దరు రైతులు మాత్రమే వారికి అవి ఏవో తెలియకుండా నోటీసులు తీసుకున్నారు తప్పా, మిగతా రైతు లెవరూ రెవెన్యూ అధికారులు అందించే నోటీసులను తీసుకోకుండా తిరస్కరిం చారు. అధికారులు ఏం చేయాలో తెలియ క, ఎర్నాగానిపల్లి, కాట్రేవుపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నారాయ ణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతుల వివరాలతో కూడిన నోటీసును అతికించి మమ అనిపిం చుకొని తిరుగు ముఖం పట్టారు. నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన వైఖరి వచ్చేంతవరకు నోటీసులు కాదు కదా, రెవెన్యూ అధికారుల నుంచి ఏ ఒక్క కాగితాన్ని తీసుకోమని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల కిందట మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎత్తి పోతల పథకంలో భూముల కోల్పోతున్న కాట్రేపల్లి గ్రామ రైతుల వివరాలతో కూడిన సంతకాలు తీసుకొని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి, ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్‌లో చేపట్టబోయే ఐటీ కారి డార్‌కు ఏ విధంగా భూములను సేకరించి నష్టపరిహారం చెల్లి స్తున్నారో, లగచర్ల రైతులకు ప్రభుత్వం అందించే నష్టపరి హారాన్ని మక్తల్ మండలం కాట్రేపల్లి, ఎర్నాగానిపల్లి, బాపూర్ గ్రామాల రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చే విధంగా గట్టిగా కొట్లా డతానని రైతులకు హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కానీ నారాయ ణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఏ మాదిరిగా నష్టపరి హారం చెల్లిస్తుంది అని స్పష్టమైన వైఖరి ఏ ఒక్కరు చెప్పడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మక్తల్ రెవెన్యూ అధికారులు మాత్రం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భూములు కోల్పోతున్నటువంటి కాట్రేవుపల్లి గ్రామానికి చెందిన 49మంది రైతులకు సంబం ధించి 64ఎకరాలకు నోటీసులు జారీ చేయాలని చూస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేంతవరకు ఏ ఒక్క నోటీసులు ముట్టమని రైతులు పేర్కొం టున్నారు.

వారధి పూర్తయింది
వరద గండం తప్పింది

- ముక్కిడిగుండం పెద్దవాగుపై వంతెన పూర్తి
- దశాబ్దాల కలను నెరవేర్చిన మాజీ ఎమ్మెల్యే బీరం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- తామే చేసినట్లు రంగులేయించిన కాంగ్రెస్

కొల్లా పుర్, మార్చి 27 : మండలంలోని నల్లమలకు సమీపంలోనిముక్కిడిగుండం నుంచి వర్షకాలంలో బయటకు రావాలంటే జలవల యాన్ని ఛేదించాల్సి వచ్చేది. గ్రామ సమీపంలోని పెద్దవాగు వర్షాకాలంలో ఉధృతంగా పారుతుండడంతో వానకాలంలో కొద్దిరోజులు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతుం టాయి. జల దిగ్బంధంలో ఉండే ముక్కిడిగుండం, గేమ్యానాయక్ తండాల గురించి నాయకులు సానుభూతి మాత్రమే చూపే వారు కానీ పరిష్కార మార్గం అన్వేషించే వారు కాదు. ఎందుకంటే ఎన్నికల డిమాం డ్‌గా ఉన్నప్పుడే ఆయా గ్రామాల నుంచి గంపగుత్తగా ఓట్లు పడుతాయనే ఆలో చన పాలకులది.

ఇప్పటికే జరిగిన ప్రమాదాలు

వర్షాకాలంలో పెద్దవాగులో ఎన్నో సార్లు ప్రమా దాలు జరిగాయి. 2012లో లచ్చనాయ క్‌తండా రైతు మల బ్యాపూర్ శివారులో పొలం పనులు ముగిం చుకొని సా యం త్రం వాగు దాటుతుండంగా నీటి ఉధృతికి ఎద్ల బండి నీళ్లల్లో కొట్టుకు పోయింది. అదృష్టవ శాత్తు రైతు ప్రాణాలతో బయటప డ్డాడు. ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరిగాయి. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో మంత్రి పద వులు అనుభవిం చిన వారు దశా బ్దాల పాటు తమను మోసం చేశారని ముక్కిడిగుండం, గేమ్యానాయక్ తండా ప్రజలు ఆరో పిస్తున్నారు.

బీరం హయాంలో..

ముక్కిడిగుండంలో 6 వేల జనాభా.. గేమ్యానాయ క్‌తండాలో 600 జనాభా ఉన్నది. ముక్కిడిగుండం నుంచి ఏ చిన్న పని కైనా.. కొల్లా పూర్‌వెళ్లాల్సిందే.. కాగా వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ రెండు గ్రామాల వాసులు జంకేవారు. కొల్లా పూర్‌కు వెళ్లాలంటే పెద్దవాగు రూపంలో వారికి గండం ఎదుర య్యేది. సుదీర్ఘకాల సమస్యగా ఉన్న పెద్దవాగు సమస్యకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కారం దొరి కింది. మొద టిసారి ఎమ్మెల్యేగా గెలిచిన బీరం హర్షవర్ధన్‌రెడ్డి చొరవతో ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎ స్‌డీఎఫ్) నుంచి రూ.9 కోట్లు బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేయిం చారు. 2023 ఏప్రిల్ 13న నాటి మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డితో కలిసి ఆయన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనతి కాలంలో నిర్మాణం పూర్తయి అందుబా టులోకి రావడంతో ముక్కిడిగుండం, గేమ్యానాయక్ తండా, మొల చింతలపల్లి గ్రామ స్తులతో పాటు నార్లా పుర్, లచ్చనాయ క్‌తండా రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో పాటు నాటి కేసీఆర్ ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలిపారు.

పెద్దవాగుపై పూర్తయిన వంతెన, వంతెనకు శంకుస్థాపన చేస్తున్న నాటి మంత్రి నిరంజన్‌రెడ్డి, బీరం (ఫైల్)

నార్లాపూర్ రైతుల ఆత్మగౌరం వంతెన..

నార్లా పూర్ ముక్కిడిగుండం గ్రామాల మధ్య నున్న పెద్ద వాగు ఉప్పొం గినప్పుడు ముక్కిడిగుండం, గేమ్యానాయక్ తండా గ్రామ స్తులు గ్రామ పొలిమేర దాటలేక అవస్థలు పడితే నార్లా పుర్ గ్రామ మహిళా రైతులు, మహిళా కూలీలు ఆత్మగౌరవం చంపుకొని పెద్దవాగు దాటేం దుకు నరక యాతన అనుభవించేవారు. నార్లా పుర్ పెద్దవాగు అవతలి భాగంలోని మల బ్యాపూర్, నార్లా పుర్ ముక్కిడిగుండం, మొలచింతలపల్లి శివారులో నార్లా పుర్, లచ్చనాయ క్‌తండా గ్రామంలోని దాదాపు 150 మంది రైతులకు 260 ఎకరాల సాగు భూమి ఉన్నది. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు తప్పని పరిస్థితుల్లో దాటి పొలాలకు వెళ్లే అవకాశం ఉండేది కాదు. ప్రవాహం తగ్గిన తర్వాత నడుంలోతు నీళ్లను సైతం దాటేందుకు మహి ళలను చంపుకోవాల్సి వచ్చేది. వంతెన నిర్మాణంతో పూర్తి కావడంతో నార్లాపూర్ మహిళా రైతులు, కూలీల కన్నీటికి పరి ష్కారం లభిం చి నట్లయ్యింది.

బీఆర్ఎస్ హయాంలో నిర్మిస్తే.. కాంగ్రెస్ సర్కారులో రంగులేస్తారా..?

ఐదు గ్రామాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ గాలికి వదిలేస్తే కేసీఆర్ ప్రభుత్వం వారి సమస్యకు శాశ్వత పరిష్కారంగా వాగుపై వంతెన నిర్మించింది. ఇదంతా చేసింది బీఆర్ఎస్ హయాంలో అయితే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రంగులు వేసింది. తామే నిర్మాణం చేసినట్లు చెప్పుకోవడం చూస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం పుట్టించిన బిడ్డకు కాంగ్రెస్ సర్కారు ముద్దు పెట్టుకున్నట్లు ఉన్నదని ఆయా గ్రామాల ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.

మా పాలిట హర్షన్న దేవుడు..

వానకాలంలో గ్రామం నుంచి బయ టకు రావాలంటే భయంగా ఉండేది. పెద్దవాగు దాటాలంటే ప్రాణాలను ఫణంగా పెట్టాల్సి వ చ్చేది. ఎన్నో ఏండ్ల నుంచి పెద్దవాగుతో అవస్థలు పడ్డాం. గతంలో ఎ వరూ వంతెన నిర్మాణానికి చొరవ చూపలేదు. హర్షవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక.. కరోనా సమయంలో ప్రభుత్వం వద్ద నిధులు లేకున్నా బ్రిడ్జి నిర్మింపజేశారు. సాధ్యం కానీ పనిని సుసాధ్యం చేసి మా కలను నెర వేర్చి గ్రామాన్ని నీటి గండం నుంచి తప్పించాడు. మా పాలిట హర్షన్న దేవుడిలా వచ్చాడు.. ఇలాంటి వ్యక్తిని గెలిపించుకో లేనందుకు సిగ్గుప డుతున్నాం.

\- బాలు నాయక్, ముక్కిడిగుండం

మా ఆత్మగౌరవాన్ని కాపాడారు..



మాకు పెద్దవాగు అవతల ఐదెకరాల భూమి ఉన్నది. కానీ వర్షాకాలంలో పెద్ద వాగు ప్రవహించినప్పుడు వాగు దాటేవాళ్లం కాదు. వాగులో ప్రవాహం తగ్గినప్పుడు నడుంలోతు నీళ్లల్లో ఆత్మ గౌరవాన్ని చంపుకొని పెద్ద వాగును దాటే వాళ్లం. ఇప్పుడు బెంగపడాల్సిన అవసరం లేదు. ఈ వానకాలంలో ఆత్మగౌరవంతో తలెత్తుకొని పెద్దవాగు వంతెనపై నడుచుకుంటూ వెళ్లి పొలం పనులు చేసు కుంటాం. మాజీ ఎమ్మెల్యే బీరం వంతెన నిర్మించి ప్రాంత వాసుల ఆత్మగౌరవాన్ని కాపాడారు.

\- ముడావత్ చిట్టెమ్మ, మహిళా రైతు, లచ్చనాయక్‌తండా

మాయమవుతున్న కొత్త రేషన్ కార్డులు

- గందరగోళంలో లబ్ధిదారులు

వంగూరు, మార్చి 27 : రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా కొందరికి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేసింది. లబ్ధిదారులు ఎంతో సంతో షంగా మార్చిలో రేషన్ ద్వారా బియ్యం సైతం తీసుకున్నారు. ఆ వెంటనే రేషన్ కార్డులు మాయమవుతున్నాయి.. ఆన్‌లైన్‌లో కనిపించడం లేదు. మండలంలోని సర్వారెడ్డిపల్లికి చెందిన చౌడంపల్లి మల్లేశ్‌కి కొత్త రేషన్‌కార్డు మంజూరై ఈ నెల 17న రేషన్ బియ్యం తీసుకున్నారు. తీరా గురువారం మండల కేంద్రానికి వచ్చి ఆన్‌లైన్‌లో కార్డు తీసుకోవ డానికి చూడగా కార్డు కనిపిం చకపోవడంతో ఆయోమయానికి గురయ్యారు. ఇటువంటి సమస్యలు మండలంలోని ప్రతిగ్రామంలో ఉన్నాయి. కార్డు మంజూరై బియ్యం తీసుకున్న తర్వాత కార్డును తొల గించడ మేంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్ని స్తున్నారు. ప్రభుత్వ వైఫల్యమా లేక అధికారుల తప్పిదమా అనేది తెలియడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. దీనిపై డీటీ వెంకటరమణను వివరణ కోరగా ఈ సమస్య మాదృష్టికి వచ్చిందని కొందరు డిలీట్, ఆడ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ కారణంగానే ఈ సమస్య తలెత్తింది. దీని కోసం ఐదుగురితో కూడిన బృందాన్ని ప్రతి గ్రామానికి వెళ్లి సమస్య పరి ష్కారం కోసం కృషి చేస్తామన్నారు.